

GSTIN:36FDKPS1308P1ZX

# టి-మీడియా

సామాజికం ... ప్రజల పక్షం...

epaper,www.tmedia.net.in YouTube facebook

టీమీడియా ప్రత్యేక సంచిక

# రాయల వైపు జనం చూపు







14/12/2025 నా జరగబోయే వెంకటాపురం గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తున్న రాయల వెంకటేశ్వర్లు గారి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న అన్ని వర్గాల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ చివరిదాకా ఆయన గెలుపుకి కృషి చేయాలని కోరుకుంటూ ఆయన గురించి నాకు తెలిసిన కొన్ని విషయాలు మీకు చెప్పదలుచుకున్నాను ఆయన సిపిఎం లో ఉంటూ రైతులలు,కూలీలు సంక్షేమం కోసం గిట్టుబాటు ధర కల్పించాలని అనేక పోరాటాలు చేసిన చరిత్ర ఆయనకి ఉన్నది అలాగే 30 సంవత్సరాల క్రితం వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం రావాలని కూలి రేట్లు పెరగాలని వారిలో చైతన్యం తీసుకొచ్చి వారి జీవన విధానంలో మార్పు రావాలని అనేక పోరాటాలు చేసిన చరిత్ర ఆయనది. ఈ పోరాట క్రమంలోనే ఆయన బంధు వర్గానికి ఆయన సామాజిక వర్గానికి చాలా సంవత్సరాలు దూరంగా ఉండవలసి వచ్చినది. కాలక్రమీన సమాజంలో మార్పులు వలన అందరూ ఒక తాటిమీద ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటున్న ఈతరణంలో గ్రామపంచాయతీ ఎన్నికలు రావడం ఈ సందర్భంగా గ్రామంలో రెండు ఎకరాల భూమి స్వచ్ఛందంగా ఇస్తామని కొంతమంది ప్రచారం చేసుకుంటున్న తరుణంలో ఎస్సీ కాలనీ ఏర్పాటుకు 50 సంవత్సరాలు క్రితం మన గ్రామ రైతులు దగ్గర సుమారుగా 12 ఎకరాల భూమిని సేకరించి గవర్నమెంట్ దగ్గర ఎకరం మూడు వేల రూపాయలు చొప్పున రైతులకి ఇప్పించి వెడల్పాటి రోడ్లు తీసి ఒక్క ఫ్లాటు 240 గజాలు చొప్పున సుమారుగా 114 ప్లాట్లు చేసి వెయ్యి రూపాయల స్కీమ్ కింద ఇండ్లు మంజూరు చేపించి అందర్నీ యూనిటీగా నిలబెట్టి ఒకేసారి గృహ నిర్మాణాలు మొదలు పెట్టించి వాటికి కావాల్సిన టేకు కలప ఎదురు బొంగులు పెంకులు తలుపులు దర్వాజాలు కిటికీలు దగ్గరుండి స్వయంగా తక్కువ రేట్ కి మాట్లాడి ఇప్పించి అందరి గృహాలు మూడు నెలల్లో గృహప్రవేశాలు చేసే విధంగా ఆయన చేసిన కృషిని ఇప్పుడు ఉన్న యువతకి తెలియకపోవచ్చు కానీ వారి ఇంట్లో ఉండే పెద్ద వాళ్ళకి తెలుసు అలాగే ఎక్కడి నుంచో బ్రతకటానికి వచ్చిన రాజన్న వాళ్లు మందుల వాళ్లు కి ప్లాట్లు చేసి వారికి గృహాలు మంజూరు చేపిచ్చి నిర్మాణం చేయడం ఆయన కృషి ఇప్పుడున్న యువతకి తెలియకపోవచ్చు అలాగే బీసీ కాలనీ కి ఆయన సొంత భూమి తక్కువ రేటుకే ఇచ్చి 30 మందికి బీసీ వర్గాలకి ఇండ్లు మంజూరు చేపించిన ఘనత రాయల వెంకటేశ్వర్లు గారికి ఉంటది. ఇంకా చాలామంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు అర్హులైన పేదలకు ఇల్లు పట్టాలు కావాలని గవర్నమెంట్ భూమిలో గుడిసెలు వేసుకుంటే కేసులు పెట్టి కొంతమంది నిరుపేద పేదలని పేదల పక్షాన నిలబడ్డ రాయల వెంకటేశ్వర్లుగారి మీద కూడా కేసులు పెట్టి జైలుకు పంపించారు దయచేసి ప్రత్యర్థి వర్గం చెప్పే మాయమాటలకి నమ్మకుండా జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో పేదల పక్షాన ఎన్నో పోరాటాలు చేసిన రాయల వెంకటేశులు గారికి కత్తెర గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలి.అందరి డు అయినా రాయల గెలుపు వెంకటాపురం కు అభివృద్ధి వైపు మలుపు అవుతుంది.

